## గెలుపు ఖాయం..మెజార్టే లక్ష్యం



పెద్దశంకరంపేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

పెద్దశంకరంపేట, నవంబర్ 27 : నారాయణఖేడ్ నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని, గెలుపునకు సీఎం కేసీఆర్ చేపడుతున్న పాలనే శ్రీరామరక్ష అని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా సోమవారం మండల కేంద్రమైన పెద్దశంకరంపేట పట్టణంలోని బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఎన్నికల నేపథ్యంలో పట్టణంల్లో కలియ తిరుగుతూ బీఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటువేయాలో ప్రజలకు రైతులకు ఇంటి యజమానులకు, మహిళలకు వివరించారు. పేదల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు చేరుతున్నాయని బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారంతా బీఆర్‌ఎస్‌కు ఓటువేస్తామని చెప్పడంతో గెలుపుపై ఎలాంటి అనుమానాలు లేవన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీణా సుభాశ్ గౌడ్, నాయకులు ఆసూరి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## బల్క్ మెసేజ్‌లు నిషేధం

**మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27 : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈనెల 28 సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు బల్క్ మెసేజ్‌లను నిషేధిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సోమవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లఘించి రాజకీయ ప్రకటనలు, బల్క్ మేసేజ్‌లు పంపితే 1951 చట్టంలోని 126 సెక్షన్ ప్రకా రం కఠిన చర్యలు తీసుకోబడుతాయన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 27: నారాయణఖేడ్ మండలం మాద్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయా పార్టీలను వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన జైపాల్, సంజీవులు, నాగయ్య, తుకారాం, విఠల్, జైపాల్, మారుతి, శివయ్య, బాలకృష్ణ, రాజు తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్నికల నిర్వాహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలి
- 72 గంటల స్టాండింగ్ అవర్, 48 గంటల సైలెన్స్ పీరియడ్ వంటి అంశాలపై సమీక్ష
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా, పాల్గొన్న ఆర్వోలు, నోడల్ అధికారులు

మెదక్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల నియామావళి ప్రకారం పోల్‌డేకి 72 గంటల ముందు స్టాండింగ్ అవర్, 48 గంటల నుంచి నిశ్శబ్ద వ్యవధి(సైలెన్స్ పీరియడ్) ప్రారంభమవుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. సోమవారం ఐడీవోసీలోని సమావేశ మందిరంలో ఈ నెల 30న జరిగే సాధారణ ఎన్నికలకు ఏర్పాట్లు, 72 గంటల స్టాండింగ్ అవర్, 48 గంటల సైలెన్స్ పీరియడ్ వంటి అంశాలపై నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులతో, ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్‌డేకి 48 గంటల ముందు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పత్రికా ప్రకటనలకు ఏంసీఏంసీ ద్వారా సైలెన్స్ పీరియడ్‌కి ముందే అనుమతులు పొందాలని తెలిపారు. సైలెన్స్ పీరియడ్ మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ పోలిం గ్ ముగిసేవరకు ఎన్నికల నియమావళి ప్రకారం నిశ్శబ్ద వ్యవధి అమలులో ఉంటుందని తెలిపారు. పత్రికాప్రకటనలు అనుమతులకు రెండు రోజుల ముందే పొందాలని తెలిపారు. లోకల్ ఛానల్‌తో పాటు శాటిలైట్ ఛానల్స్ కూడా ఎటువంటి రాజకీయ ప్రకటనలు చేయరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం 72 గంటల వ్యవధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తి స్థాయిలో నిఘా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను ఉల్లంఘించినట్లయితే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు అంబదాస్ రాజేశ్వర్, శ్రీనివాసులు, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



హన్మంత్‌రావుపేట్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి



ఖేడ్ పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి

నారాయణఖేడ్, నవంబర్ 27: నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి, హన్మంత్‌రావుపేట్‌లో కూతురు శ్రేయారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ నమూనా ఈవీఎం పట్ల అవగాహన కల్పిస్తూ భారీ మెజార్టీతో బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులు చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది.



'ఖేడ్' మున్సిపాలిటీ 2వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఆలయాలకు కార్తిక పౌర్ణమి శోభ



కొప్పోల్‌లో కార్తిక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పెద్దశంకరంపేట, నవంబర్ 27 : కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం పెద్దశంకరంపేట మండలంలోని ఆలయాల్లో కొత్త శోభ సంతరించుకుంది. పవిత్రంగా భావించే కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులు ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు దీపకాంతులతో వెలుగొందాయి. పెద్దశంకరంపేటలోని రేణుకా ఆలయం, గురుపాదగుట్ట, భవానీ మాత , విఠలేశ్వర, వేణుగోపాల స్వామి, గాయత్రీమాత ఆలయాల్లో దీపాలంకరణ చేశారు. తులసి, ఉసిరి చెట్ల వద్ద లక్ష ఒత్తులు వెలిగించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మండల పరిధిలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో, గొట్టిముక్కుల రాజులగుట్టపై వెలసిన శివ లింగం వద్ద, వీరభద్రస్వామి ఆలయం, టెంకటి కాశీ విశ్వేశ్వర ఆలయం, వీరోజిపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయం, స్థానిక రామాలయంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా దీపారాధన చేసి హోమం చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657